# సర్పంచ్ ఇష్టా రాజ్యం

తోటపల్లి గూడూరు మండలం వెంకన్నపాళెం గ్రామ సర్పంచ్ అభివృద్ధి కార్యక్రమాల విషయంలోనూ తన, పర భేదాలు సృష్టిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడు. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శరత్ హేచరీ యాజమాన్యం కొంత నగదు, ఇటుకరాయి, ఇసుక విరాళంగా అందజేసింది. గిరిజనులు, బడుగు, బలహీనులకు వీటితో ఇళ్ల నిర్మాణం జరిపిం

## ఆయన చెప్పిందే వేదం

చమని దాతలు సూచించారు. అయితే సర్పంచ్ మాత్రం గిరిజనులకు మొండి చేయి చూపి తనకిష్టమైన వారికి, ఎన్నికలలో తనకు ఓటు వేసిన వారికి మాత్రమే ఇళ్లకు పునాదులు కట్టిస్తూ, నిధుల దుర్వినియోగం చేస్తున్నాడన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మండల పరిషత్ అధికారులకు ఈ విషయం తెలిసినా సర్పంచ్‌కు భయపడి వారు మిన్నకుండి పోతున్నారు. ఎస్సీ కార్పొరేషన్ మంచి నీటి సౌకర్యం కోసం విడుదల చేసిన నిధులను కూడా అతని అనుచరులకే వినియోగించాడు.



జడ్పీ స్థాయి సంఘ సమావేశంలో ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి. ప్రక్కన సిఇఓ పెంచలరెడ్డి, అధికారులు.

# బుచ్చికి విష్ణువచ్చాడు!

అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్థన్‌రెడ్డి 16తేది బుచ్చిరెడ్డిపాళెంలో జరిగిన ప్రజాపథం కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక సమస్యలను ఆయన ప్రజలను అడిగి తెలుసుకొన్నారు. సమస్యలు గురించి విష్ణు అడిగేటప్పటికి స్థానికులు అయోమయంలో పడ్డారు. శాసనసభ్యుడిగా గెలిచిన మూడు సంవత్సరాలకు సమస్యల గురించి ప్రస్తావిస్తే, అవి పరిష్కారం అయ్యేందుకు ఎన్ని సంవత్స

## మూడేళ్లకు దర్శనం

రాలు పడతాయో అని గుసగుసలాడారు. విష్ణువర్థన్‌రెడ్డి విచ్చేస్తే నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి స్వాగతం చెప్పాల్సింది పోయి, ఛోటా నాయకులు కొందరు మొహం చాటేశారు. ధనవంతులతో పోటీ పడినపుడు అష్టకష్టాలు పడి గెలిపించుకొన్నామని, తీరా గెలిచిన తర్వాత ముఖం చూసేందుకు మూడు సంవత్సరాలు పట్టిందంటే ఇక పనులు ఏమి చేస్తారని, ఓటర్లకు జవాబు చెప్పలేక పోతున్నామని వీరు బావురుమంటున్నారు.

# సర్వశిక్ష అభియాన్‌లో సర్వం స్వాహా!

సర్వశిక్ష అభియాన్ పథకం కింద జిల్లాలో ఖర్చు పెట్టిన నిధుల్లోనూ అనేకం అధికారులు భోంచేశారు. 2004 నుంచి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్‌కు సంవత్సరానికి రెండు వందల రూపాయల వంతున డిస్కవరీ పత్రిక కోసం వసూలు చేశారు. అయితే ఏ పాఠశాలకు ఈ డిస్కవరీ పత్రిక అందలేదు. డిస్కవరీ అంటే ఏమిటో తెలియకుండానే ప్రతి మండలంలో దాదాపు యాభై వేల రూపాయలు దారి మళ్లాయి. పాఠశాలలకు అందజేసిన టివిలు నాసిరకంగా వున్నాయి. కమీషన్ల కోసం కక్కుర్తిపడే అధికారులు నాణ్యత లేని టివిలు, బీరువాలను సప్లయ్ చేశారు. టివిలు, మెటీరియల్ పేరుతో లక్షల రూపాయలను అధికా

## జిల్లాలోనూ ఇదే తంతు

రులు దిగమింగారు. ఎంఇవోలకు దీనిలో భాగం వుంది. ఇక 2003 నుంచి 2006 వరకు జరిగిన విద్యా వాలంటర్ల నియామకాల్లోనూ మండల విద్యాశాఖాధికారులు లక్షలు భోంచేశారు. విద్యావాలంటీర్లు లేకపోయినా పనిచేస్తున్నట్లు చూపి వారి పేరుతో ఎంఇవోలు సొమ్ములు దిగమింగారు. విద్యావాలంటీర్ల హాజరు పట్టీలు, క్యాష్‌బుక్, వేబిల్స్ తనిఖీ చేస్తే మొత్తం వ్యవహారం బట్టబయలు అయ్యే అవకాశాలు వున్నాయి. ఇటీవల గణిత, తెలుగు మేళాలంటూ జరిపి భారీగా నిధులు బొక్కారు. ప్రతి మండలానికి 27వేల రూపాయల వరకు కేటాయిస్తే అందులో పదివేలు కూడా ఖర్చు పెట్టకుండా దొంగ ఓచర్లు సృష్టించి వేలాది రూపాయలు దోచుకొన్నారు. తోటపల్లి గూడూరు మండలంలో ఉపాధ్యాయు

తొరవ 14వ పేజీలో



మహాజన్ పార్టీ నేత కాసాని జ్ఞానేశ్వర్ నెల్లూరు రాక సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనలో నాట్యమాడుతున్న అశ్వరాజం.



సర్దార్ గౌతులచ్చన్న ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని నెల్లూరు టౌన్‌హాల్‌లో పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేస్తున్న బలహీన వర్గాల ఐక్య వేదిక కన్వీనర్ ఉదయగిరి నరసింహులుగౌడ్. ప్రక్కన దద్దోలు రమణయ్య, చదలవాడ రమణయ్య, రావుల వెంకటేశ్వర్లు గౌడ్.

# బుచ్చి స్టేషన్ అవినీతి మయం

బుచ్చిరెడ్డిపాళెం పోలీస్‌స్టేషన్‌లో దండకాలు ఎక్కువై పోతున్నాయి. స్టేషన్‌కు న్యాయం కోసం వచ్చే వారిని పేద, ధనవంతులు అన్న తేడా లేకుండా పోలీసు సిబ్బంది జలగల్లా మారి వచ్చినంత దండుకొంటున్నారు. ఎవరైనా సరే మామూళ్లు ముట్టజెప్పందే స్టేషన్‌లో పనులు కావడం లేదు. స్టేషన్‌కు పోతే జేబులు ఖాళీ చేసుకోవాల్సిందే. ఈ స్టేషన్‌లో ఎస్ఐ, ఎఎస్ఐ, రైటర్‌తో పాటు నలుగురు

## గడ గడ లాడుతున్న జనం

హెడ్‌కానిస్టేబుల్స్, 22 మంది పిసిలు, ఏడు మంది హోంగార్డులు వున్నారు. ఒకరిద్దరు కానిస్టేబుళ్లు తప్పించి అందరూ దండకాలరాయుళ్లే. ఎస్ఐ, ఎఎస్ఐలు చిల్లర వ్యవహారాలకు కక్కుర్తి పడకుండా పెద్దపెద్ద వసూళ్లకు దిగుతుండగా, కానిస్టేబుళ్లు మాత్రం చిల్లర కూడా వదలకుండా దండుకొంటున్నారు. సిగరెట్ల దగ్గర్నుంచి వాటర్ బాటిళ్లు, టిఫిన్లు, బిరియానీలు అందించలేక ఫిర్యాదుదారులు లబోదిబోమంటున్నారు. దిక్కుమొక్కూ లేనివారు స్టేష

తొరవ 14వ పేజీలో

# రైతు బంధుకు శత్రువులు

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి, కనీస గిట్టుబాటు ధర కల్పించాలన్న వుద్దేశ్యంతో ప్రభుత్వం మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా రైతులు ధాన్యాన్ని స్వచ్ఛందంగా నిల్వ చేసుకోవచ్చు. మూడు మాసాల వరకు రైతులు ఎలాంటి అద్దె చెల్లించనవసరం లేదు. నిల్వ వుంచిన ధాన్యానికి 75శాతం వరకు రుణ సదుపాయం కల్పిస్తుంది. ఆ మొత్తాలకు 3 నెలల వరకు వడ్డీ వసూలు చేయరు. దళారుల చేతిలో చిక్కి శల్యం అవుతున్న రైతులకు రైతు బంధు పథకం చేయూత అనొచ్చు. రైతులు ఈ పథకం గురించి తెలుసు

## ఐటి అధికారులే!

కుని ఆ దిశగా అడుగులు వేస్తున్న సమయంలో ఇన్‌కంట్యాక్స్ అధికారులు రైతులను అయోమయానికి గురిచేశారు. మార్కెట్ కమిటీలపై దాడులు నిర్వహించి ఆయా ఖాతాల్లో వున్న మొత్తాలను ఇన్‌కంట్యాక్స్ అధికారులు ఎత్తుకెళ్లారు. మార్కెట్ కమిటీలకు వసూలు చేసే సెస్సుకు ఆదాయ పన్ను మినహాయింపు వుండేది. అకస్మాత్తుగా

తొరవ 14వ పేజీలో



చిన్నారి హార్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ కె.వి.రత్నంకు విరాళాన్ని అందజేస్తున్న పార్లపల్లికి చెందిన కెహెచ్.ప్రసాద్‌రెడ్డి, కవిత దంపతులు.

### కోటి రూపాయల విలువ చేసే

# ఇరిగేషన్ స్థలాన్ని కొట్టేసిన కార్పొరేటర్!

ఏదైనా ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకోవాలంటే ధనబలం, అంగబలం అవసరం. ఈ రెండింటినీ మించిన మహాబలం నగర ఎమ్మెల్యే ఆనం వివేకానంద రెడ్డి రాజకీయ అండతో సుమారు కోటి రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశాడో కార్పొరేటర్. ఈ స్థలంలో మాజీ కార్పొరేటర్‌కు భాగం పంచడంతో ఈ వ్యవహారం మరుగున పడిపోయింది.

నగరంలోని కోటమిట్ట మెయిన్ రోడ్డు నుంచి మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీస్‌కు వెళ్లే దారిలో సిమెంటు రోడ్డు ప్రక్కన ఉత్తరం వైపు ఇరిగేషన్ శాఖకు చెందిన 60 అంకణాల స్థలం వుంది. ఈ స్థలాన్ని ఇరిగేషన్ శాఖ నుంచి 1997 సంవత్సరం లీజుకు తీసుకుని మాజీ కౌన్సిలర్ వేలూరు పెంచలనరసింహం తన పేరుతోనే వ్యాయామశాలను ఏర్పాటు చేశారు. కొద్దికాలం తర్వాత ఈ స్థలాన్ని స్వంతం చేసుకోవాలన్న వుద్దేశంతో అప్పటి మునిసిపల్ ఛైర్మన్, ప్రస్తుత నగర ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి ద్వారా పట్టా మంజూరు కోసం తీవ్ర ప్రయత్నాలు సాగించారు.

అయితే అప్పటి ఎమ్మార్వో, ఆర్డీవోలు ఇరిగేషన్ స్థలానికి పట్టా మంజూరు చేయడం కుదరదని చెప్పడంతో మిన్నకుండి పోయారు. తొమ్మిదేళ్ల అనంతరం తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నగర ఎమ్మెల్యేగా ఆనం వివేకానందరెడ్డి రెండోసారి ఎన్నిక అయ్యారు. దీంతో లీజుకు తీసుకున్న స్థలానికి ఎలాగైనా పట్టా తీసుకోవాలన్న దుర్బుద్ధితో తిరిగి ప్రయత్నాలు మొదలు పెట్టారు కార్పొరేటర్లు.

ఇరిగేషన్‌కు సంబంధించిన స్థలాన్ని లీజుకు తీసుకున్న వారికే పొజిషన్ పట్టా మంజూరు చేయాలని మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది. మునిసిపల్ కౌన్సిల్ తీర్మానంతో పాటు నగర ఎమ్మెల్యే పట్టా ఇవ్వమని రెవెన్యూ అధికారులకు సిఫార్సు చేయడంతో తప్పని సరి పరిస్థితిలో గత ప్రజాపథం కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వేలూరు పెంచలనరసింహం, ప్రస్తుత కార్పొరేటర్ వేలూరు చినపెంచలయ్య, పసుపులేటి బాబు పేర్లతో ఒక్కొక్కరికి 9 అంకణాల చొప్పున పొజిషన్ పట్టా ఇచ్చారు.

మొత్తం 27 అంకణాలకు పొజిషన్ తీసుకున్న వారు మిగిలిన 33 అంకణాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇరిగేషన్‌కు సంబంధించిన స్థలానికి మునిసిపల్ కౌన్సిల్ పట్టా మంజూరు చేయమని ఎలా తీర్మానించిందన్నది అర్థం కాని ప్రశ్న. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం మాజీ కౌన్సిలర్, ప్రస్తుత కార్పొరేటర్‌ల స్వాధీనంలో వున్న ఈ 60 అంకణాల స్థలం కోటి రూపాయలు చేస్తుంది. ఈ స్థలం లీజుకు తీసుకోవడం, ఎమ్మెల్యే సిఫార్సుతో పట్టా మంజూరు చేయించుకోవడం వంటి పనులన్నీ కూడా బయటకు పొక్కకుండా కార్పొరేటర్ వేలూరు చినపెంచలయ్య అన్ని జాగ్రత్తలు తీసుకున్నాడు.

అయితే కోటి రూపాయల విలువ చేసే ఈ స్థలం ముగ్గురు వ్యక్తులకే దక్కడంతో పట్టాలు పొందిన వారి సోదరుడైన వేలూరు బాలచిన్నయ్య కుమారులు మధు, కుమార్‌లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్‌కు సంబంధించిన స్థలాన్ని వ్యాయామశాల పేరుతో లీజుకు తీసుకుని, అనంతరం పట్టాలు పొంది విక్రయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కలెక్టర్, ఇరిగేషన్ ఎస్ఇలకు స్థానికులు కొంతమందితో కలిసి వినతి పత్రాలు సమర్పించారు. మధు, కుమార్‌లు కలెక్టర్, ఎస్ఇలకు ఫిర్యాదు చేసిన అనంతరం ఈ స్థలం విషయం బయటకు పొక్కింది.

ప్రస్తుతం ఈ స్థలంలో ఎటువంటి వ్యాయామశాల నడవడం లేదు. ఈ స్థలం చుట్టూ ప్రహరీగోడ నిర్మించారు. కోటి రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలం అధికార పార్టీ ఎమ్మెల్యే అండదండలతో రెవెన్యూ అధికారులు పట్టా మంజూరు చేయడం నిబంధనలకు

తరువాయి 14వ పేజీలో



నెల్లూరు కార్పొరేషన్ ఆఫీసుకు సమీపంలో కార్పొరేటర్ దర్జాగా కబ్జా చేసిన స్థలం

### సినిమా సమీక్ష

**అల్లూరు రహీం**

# క్లాస్‌మేట్స్‌ను చూడలేం!

దర్శకుడు కె.విజయభాస్కర్ ఇప్పటి వరకు తీసింది ఏడు చిత్రాలు. అందులో ఐదు హిట్స్. జైచిరంజీవ ఫ్లాప్‌తో కుంగిన ఆయన కెరీర్‌ను తాజాగా తీసిన క్లాస్‌మేట్స్ చిత్రం అథఃపాతాళానికి చేర్చిందనాలి. మలయాళంలో హిట్ అయిన క్లాస్‌మేట్స్ చిత్రాన్ని తెలుగులో అదే పేరుతో ఆకట్టుకొనేలా తీయడంలో విజయభాస్కర్ పూర్తిగా విఫలమయ్యారనవచ్చు. దీనికి సవాలక్ష కారణాలున్నాయి. ఈ చిత్ర కథలో పస లేదు. దీనికితోడు కాస్త సస్పెన్స్ ట్రాక్‌ను చిత్రంలో నడపాల్సి వచ్చింది. సంభాషణల మీద చిత్రాలను లాక్కొచ్చే విజయభాస్కర్‌కు సస్పెన్స్ ట్రాక్ కష్టమయ్యింది. సీతారామశాస్త్రి వ్రాసిన ఒక్కపాట బాగాలేదు. ఈ పాటలకు కోటి కూర్చిన సంగీతం గూర్చి ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది. కాలేజీల్లో విద్యార్థి సంఘాల కార్యకలాపాలను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించి దశాబ్దం కాలం పైగా అయ్యింది. ఈ తరుణంలో కథ మొత్తం విద్యార్థి సంఘాల రాజకీయాల చుట్టూ నడవడంతో అర్థంపర్థం లేకుండా పోయింది. మాటల రచయిత త్రివిక్రమ్ శ్రీనివాస్, విజయభాస్కర్‌ది మంచి జోడి. కాని ఈ చిత్రానికి బొమ్మరిల్లు ఫేం అబ్బూరి రవి మాటలు వ్రాశారు. ఆయన వ్రాసిన వాటిల్లో కాస్త చెప్పుకోతగ్గవి- అమ్మాయి లేకపోయినా బతకవచ్చు; అన్నం లేకుండా బతకలేం. ప్రేమను పొందాలంటే అదృష్టం వుండాలి. ఈ సినిమాకు హీరో, హీరోయిన్లుగా ఎందుకొన్న సుమంత్, సదా చిత్రానికి ఏ మాత్రం ఉపయోగపడలేదనాలి. ఈ సినిమాను చూస్తుంటే అదేదో పాత చిత్రాన్ని చూస్తున్న అనుభూతి తప్ప, టైటిల్‌కు తగ్గట్టుగా సత్తా లేకుండా పోయింది.

ఇక చిత్ర కథలోనికి వెళ్తే 1996 సంవత్సరంలో వరంగల్‌లోని గవర్నమెంట్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజీలో ఎస్ఎఫ్ఐ నాయకుడు రవి (సుమంత్), ఆయన ప్రత్యర్థి వర్గం ఎన్ఎస్‌యుఐ నాయకుడు సతీష్ (రవివర్మ), రాజీ (సదా) ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే కుమార్తె. రజియా (కమలినీ ముఖర్జీ), మురళి (శర్వానంద్), బద్దూ (సునీల్), వాసు (శివారెడ్డి), క్లాస్‌మేట్స్. ఈ కాలేజి ప్రిన్సిపాల్ (గిరిబాబు), లెక్చరర్లు కోట శ్రీనివాసరావు, సుధ, హాస్టల్ వార్డెన్ (తనికెళ్ల భరణి). పైకి ద్వేషించుకొంటుండే రవి, రాజీలకు ఒకరంటే మరొకరికి ఇష్టం. వీరిని వేరు చేయను సతీష్, ఎమ్మెల్యేను ఒప్పించి రాజీని ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం తరఫున కాలేజి ఎన్నికల్లో అధ్యక్షురాలిగా పోటీలో దింపుతాడు. ఎస్ఎఫ్ఐ ప్యానల్ తరఫున రవి దిగుతాడు. సతీష్, వాసు ఓ పథకం ప్రకారం రాజీపై రవి చేస్తున్నట్లు అసభ్య ప్రచారం చేస్తారు. దీనికి రాజీ నొచ్చుకొంటుంది. ఈ సందర్భంగా రేగిన గొడవతో కౌంటింగ్ ఆగిపోతుంది. అప్పుడే వీరి క్లాస్‌మేట్ మురళి మరణిస్తాడు. ఆ రోజు నుంచి రవి కనపడకుండా వెళ్లిపోతాడు. 15 ఏళ్ల తర్వాత మురళి స్మృత్యర్థం కట్టిన మ్యూజిక్ హాల్ ప్రారంభోత్సవానికి పాత స్నేహితులంతా కాలేజీకి వస్తారు. కాలగమనంలో సతీష్ ఎమ్మెల్యే అయిపోతాడు. రాజీ పెళ్లి చేసుకోకుండా మంచి డ్యాన్సర్‌గా స్థిరపడి పోతుంది. స్నేహితులంతా పాత స్మృతులను తలచుకొని ఆనందంగా వున్న సమయంలో రవిపై హత్యాయత్నం జరుగుతుంది. పోలీసు దర్యాప్తు మొదలవుతుంది. అప్పుడు ఓ సస్పెన్స్‌కు తెరలేస్తుంది. కమలినీ ముఖర్జీ, శర్వానంద్ కాలేజీలో రహస్యంగా ప్రేమించుకొంటుంటారు. ఇది తెలిసి కమలినీ తండ్రి కాలేజి నుంచి ఆమె టిసి తీసుకెళ్తాడు. ఈ విషయం శర్వానంద్‌కు ఓ లేఖ ద్వారా తెలియజేసిన కమలినీ ముఖర్జీ, ఇద్దరు కలిసి ఎక్కడికైనా వెళ్లిపోను వేచి చూస్తుండగా అతను చనిపోయాడన్న వార్త విని మానసికంగా కృంగిపోతుంది. అనుకోని పరిస్థితుల్లో శర్వానంద్‌ను హీరోనే చంపడం పెద్ద ట్విస్ట్. దీనికి ప్రతిగా కమలిని, హీరోను చంపబోతూంది. చిత్రం చివరన హీరో కోలుకొంటాడు. క్లాస్‌మేట్స్ మనసుల్లో మాలిన్యం దూరం చేసుకుని తమ స్వస్థలాలకు బయలుదేరడంతో చిత్ర కథ ముగుస్తుంది.

ఈ సినిమాలో సుమంత్, సదాలు పేషంట్ల మాదిరి కనిపిస్తారు. కమలినీ ముఖర్జీ, శర్వానంద్, రవివర్మ, సునీల్, శివారెడ్డి, కోట శ్రీనివాసరావు, తనికెళ్ల భరణి తమ పాత్రలకు న్యాయం చేసినా ఆకట్టుకోలేని కథాగమనం చిత్రాన్ని చూడనివ్వదు.



క్లాస్‌మేట్ చిత్రంలో సుమంత్, సదా

## రామనారాయణరెడ్డి

మొదటి పేజీ కొరవ

చెప్పుకొంటున్నారు. అయితే రాష్ట్రంలో కానీ, జిల్లాలో కానీ కాంగ్రెస్ ప్రతిష్ట ఏ మాత్రం బాగోలేదు. కరెంట్ సమస్య రైతాంగం చేత శాపనార్థాలు పెట్టిస్తున్నది. అవినీతి కుంభకోణాలు ప్రభుత్వం వల్ల మలిన భావన కల్గించి వున్నాయి. ఈ రెండింటినీ చక్కదిద్దే అధికారం రామనారాయణలో లేదు. కానీ జిల్లా బాధ్యత తీసుకున్నప్పుడు వాటి వల్ల కల్గే అనర్థాలు కూడా తానే ఫలితం అనుభవించక తప్పదు. ఒక రకంగా ఆయనకు ఈ మంత్రి పదవి ముళ్ల కిరీటం అనడం నిజం.

మొత్తం మీద ఆనం వారి కుటుంబం మరొకసారి రాజకీయ ప్రాభవంలోకి వచ్చింది. దీన్ని సద్వినియోగం చేసుకుని జిల్లాలో తమ పూర్వ ప్రాభవం తిరిగి తెచ్చుకొంటారా లేక ఇటీవల అలవాటైన అవినీతి, అధికార దురహంకార ప్రదర్శనలతో నాశనం చేసుకొంటారా అన్నది వేచి చూడవల్సిందే.

## బుచ్చిస్టేషన్

7వ పేజీ కొరవ

న్‌కు వచ్చినా ఇదే తంతు. స్టేషన్ సిబ్బంది లంచాలకు జడిసి స్టేషన్‌కు రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. న్యాయం జరగకపోతే పోయింది వున్నదంతా ఊడ్చి పెట్టాల్సి వస్తోందని వాపోతున్నారు.

## ఫోటోఫ్రేమ్‌లు

8వ పేజీ కొరవ

నవి. వీటికి ప్రస్తుతం మంచి డిమాండ్ వుంది. గతంలో అయితే ఫోటోలను అద్దం, చెక్కను ఉపయోగించి ఫ్రేమ్ చేయించుకోవడం జరుగుతుండేది. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటో ఫ్రేముల్లోనూ పలు మార్పులు చోటు చేసుకొన్నాయి. ఫైబర్ ఫోటో ఫ్రేమ్‌లు, గ్లాస్‌తో తయారు చేసిన ఫోటో ఫ్రేమ్‌లు, ప్లాస్టిక్ ఫోటో ఫ్రేమ్‌లు, సిరామిక్‌తో తయారు చేసిన ఫోటోఫ్రేమ్‌లు ప్రస్తుతం మార్కెట్‌లో దొరుకుతున్నాయి. పాత ఫోటోఫ్రేమ్‌ల మాదిరిగా గ్లాసును, చెక్కలతో ఫోటోలను బిగించాల్సిన అవసరం లేదు. ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఏ ఫోటో కావాలంటే ఆ ఫోటోను సులభంగా పెట్టుకొనేలా వుండడంతో ఈ ఫోటో ఫ్రేమ్‌లకు ఎంతో డిమాండ్ వుంది. ఫోటోల సైజులకు తగిన విధంగా వుండే ఫోటో ఫ్రేమ్‌ల పట్ల పలువురు ఆసక్తి కనపరుస్తున్నారు. ప్రత్యేకించి పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు పెట్టుకొనేందుకు చిన్నారుల గౌన్లు, షర్టుల మోడల్స్‌లో ఫోటోఫ్రేమ్‌లు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి.

## కార్పొరేటర్

11వ పేజీ కొరవ

వ్యతిరేకం.

మునిసిపాలిటీ, కార్పొరేషన్ శాఖల పరిధిలో ఖాళీగా వున్న ప్రభుత్వ శాఖలకు చెందిన స్థలాన్ని ఎవరికీ లీజుకు ఇవ్వడం గాని, పట్టాలు మంజూరు చేయడం గాని చేయరాదని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కచ్చితమైన ఆదేశాలున్నప్పటికీ సంబంధిత అధికారులు, ఆక్రమణదారుల నుంచి లంచాలు పుచ్చుకుని, పట్టాలు మంజూరు చేస్తున్నారు. 2004 సంవత్సరంలో నగరంలోని మాగుంట లేఅవుట్ సమీపంలో ఖాళీగా వున్న స్థలాన్ని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని, అప్పటి మునిసిపల్ పాలక వర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. దీనికిగాను కొంత రేటు నిర్ణయించి వసూలు చేసింది. అయితే పాలకవర్గం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం చేసిన తీర్మానం చెల్లదంటూ అప్పటి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీలక్ష్మి ప్రకటించారు. ఈ విషయం ప్రస్తుతం కౌన్సిలర్లకు, అధికారులకు అందరికీ తెలిసిన సంగతే. అయినప్పటికీ ఇరిగేషన్‌కు చెందిన స్థలాన్ని ఒక కార్పొరేటర్, ఆయన సోదరులకు పట్టాలు ఇవ్వాలంటూ తీర్మానించడం పట్ల వ్యతిరేకం. ఈ స్థలానికి పట్టా మంజూరు చేసే విషయంలో లక్షల రూపాయలు చేతులు మారినట్లు వినికిడి. ఏది ఏమైనా కోటి రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని చేజార్చుకోవడం అధికారుల అవినీతికి నిదర్శనంగా చెప్పవచ్చు.

## హుందాతనం

8వ పేజీ కొరవ

టెక్స్‌టోరియంలో దొరుకుతున్నాయి. ఇక ఖద్దరు పంచెల సంగతి సరేసరి. ఖద్దరుతో తయారు చేసిన ఇతర వస్త్రాలు తెలియని వారు వుంటారేమో గాని, ఖద్దరు పంచెలంటే తెలియని వారుండరు. ఖద్దరు పంచెలు అనడం కంటే 'ఎమ్మెల్యే' పంచెలంటే ఠక్కున గుర్తు పట్టేస్తారు. ఎక్కువగా నాయకులు ధరించడం వల్ల వీటికి ఎమ్మెల్యే పంచెలు అనే పేరు వచ్చింది. పంచెల్లోనూ వివిధ రకాల పంచెలున్నాయి. పేటంచు పంచెల్లోనూ రెండు రకాలున్నాయి. సింగిల్ పేట అంచు వుండేవి, డబుల్ పేట అంచులు గల పంచెలు రెండు వందల రూపాయల నుంచి మార్కెట్‌లో దొరుకుతున్నాయి. ప్యూర్ ఖద్దరుతో తయారు చేసిన పంచె అయితే రెండువేల రూపాయల ఖరీదు చేస్తున్నాయి. కండువాలు రకరకాల సైజుల్లో వుంటున్నాయి. నలభై నుంచి వంద రూపాయల వరకు కండువాలు దొరుకుతుండగా చొక్కాలు కుట్టించుకునే ఖద్దరు గుడ్డ అరవై నుంచి రెండు వందల రూపాయల వరకు ధర పలుకుతున్నాయి. వీటితో పాటు హ్యాండ్‌లూమ్ వస్త్రాలు, బెడ్ షీట్స్, రెడీమేడ్ ఖద్దరు చొక్కాలు ఖాదీ టెక్స్‌టోరియంలో దొరుకుతాయని నిర్వాహకులు చెబుతున్నారు.

## సర్వం స్వాహా!

7వ పేజీ కొరవ

లకు సంబంధించిన నాలుగు లక్షల పిఎఫ్ రికవరీలు జడ్పీ పిఎఫ్‌కు జమ కాలేదు. 2005 జనవరి నుంచి జూన్ వరకు రావలసిన డీఏ రెండు లక్షలు ఏ పద్దులో జమ చేశారో తెలియరావడం లేదు. రిటైరైన ఉపాధ్యాయుల పిఎఫ్ చివరి మొత్తాలు తీసుకొనకుండానే రిటైర్ అయ్యారు. ఈ విషయాలన్నింటిపై సమగ్రంగా విజిలెన్స్ విచారణ జరిపితే అన్ని విషయాలు తేటతెల్లం అవుతాయి.

## రైతుబంధు

7వ పేజీ కొరవ

అధికారులు ఖాతాలను ఖాళీ చేయడంతో, ఒక్క ఆత్మకూరులోనే 30 లక్షల రూపాయలు ఖాళీ అయ్యాయి. మార్కెట్ కమిటీల్లో డబ్బు లేకపోవడంతో రైతుబంధు పథకం కొనసాగని పరిస్థితి. ఇక్కడ 200పుట్లకు పైగాధాన్యాన్ని నిల్వ వుంచిన రైతులకు బ్యాలెన్స్ లేక నిరాశే మిగిలింది. దీంతో పాటు పౌర సరఫరాల శాఖ ఆత్మకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినా ఇప్పటి వరకు ధాన్యం కొన్న దాఖలాలు లేవు.




Registered : RN 1156 / 57

No. PLG / NL / 9 - 8 / 06



## అందలం

4వ పేజీ తారువ

యతీరాజ్ లేకుండా కేవలం గ్రామీణాభివృద్ధి శాఖను కట్టబెట్టారంటూ, మూడేళ్ళుగా డి.శ్రీనివాస్ నణుగుతూనే ఉన్నాడు. తెలంగాణలో ముఖ్యమైన బిసి వర్గం మున్నూరు కాపు కులస్థుడైన శ్రీనివాస్ తనకు పదవుల కేటాయింపులో న్యాయం జరగలేదని ఢిల్లీ చుట్టూ తిరిగేవాడు. పైగా పిసిసి అధ్యక్షుడుగా పని చేసిన తనకు కొంత ప్రాధాన్యత గల. శాఖ దక్కాలన్నది ఆయన ఆశ. కానీ విస్తరణ తర్వాత శాఖల పంపిణీలో కూడా శ్రీనివాస్‌కు నిరాశే మిగిలింది. ఇప్పటివరకూ ఆర్థిక మంత్రి రోశయ్య వద్ద ఉన్న వైద్య ఆరోగ్యశాఖను మూడు ముక్కలు చేసి కొత్త మంత్రులు గల్లా అరుణకుమారి, సంభాని చంద్రశేఖర్, వనమా వెంకటేశ్వరరావులకు పంచారు. నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ వద్ద ఉండే పాఠశాల విద్యాశాఖను రెండుగా చీల్చి కొత్త మంత్రులు సి. దామోదర నరసింహ, ఎం.హనుమంతరావులకు పంచారు. రాజ్యలక్ష్మమ్మ వద్ద మహిళా, శిశు సంక్షేమ శాఖలు మాత్రం మిగిలాయి. జీవన్‌రెడ్డికి రోడ్లుభవనాలు అప్పగించి, జక్కంపూడికి ఎక్సైజ్ శాఖ ఇచ్చారు. ఇప్పటి వరకు ఈ శాఖ వాణిజ్య పన్నుల మంత్రి కొణతాల వద్ద అదనంగా ఉంది. నెల్లూరు నుంచి కొత్తగా మంత్రి వర్గంలోకి తీసుకున్న ఆనం రాంనారాయణరెడ్డికి కూడా శాఖల కేటాయింపులో ప్రాధాన్యం ఇచ్చారు ముఖ్యమంత్రి. ఆయనకు పౌర సంబంధాలు, టూరిజం, సినిమాటోగ్రఫీ వంటి ప్రాధాన్యత కలిగిన శాఖలు దక్కాయి. రాష్ట్ర బడ్జెట్‌లో ఇరిగేషన్ తర్వాత అత్యంత ప్రాధాన్యం కలిగిన గృహనిర్మాణ శాఖ మార్కెటింగ్ మంత్రి బొత్సా సత్యనారాయణకు దక్కింది. భారీ పరిశ్రమల శాఖలో ఓక్స్ వ్యాగన్ వ్యవహారంతో వైఎస్ సర్కారుకు తలబొప్పి కట్టించిన బొత్సాకు మళ్ళీ గృహనిర్మాణం వంటి ప్రాధాన్యత కలిగిన శాఖ అప్పగించడంపై పార్టీలో పలువురు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

మొత్తం మీద మంత్రివర్గ విస్తరణ పూర్తిగా తన నియంత్రణలో సాగిందన్న నమ్మకాన్నీ వైఎస్ కల్గించాడు. తనకు ఎదురు తిరిగిన వారిని ఎక్కడుంచాలో అక్కడ ఉంచగలనని నిరూపించాడు.

తనను నమ్ముకుంటే ఎన్ని తప్పులనైనా క్షమిస్తా... ఎంతైనా నెత్తిన పెట్టుకుంటానని స్పష్టంచేశాడు. కిరణ్‌కుమార్ రెడ్డి వంటి అత్యంత విధేయులకు న్యాయం చేయకపోయినా నమ్ముకున్న వారిలో చాలా మందిని ఆయన అందలం ఎక్కించాడు. 2009 ఎన్నికలకు ఇదే తన బలం అని గట్టిగా నమ్ముతున్నాడు ముఖ్యమంత్రి.


జమీన్‌రైతు

పొగతోట, నెల్లూరు - 524 001

చందా

సంవత్సరానికి రూ.200లు

విదేశాలకు రూ.1000లు

వివరములకు

ఫోన్: 0861 - 2327354

సెల్: 98489 66190



నూతన శుభ ప్రారంభం

SIET

NET POINT & GAMES WORLD A/c

Near Lakshmi Priya TVS Show Room, GNT Road, Dargamitta,
Nellore - 524 001. Cell: 93947 83695, 94402 41336

We Solicit your presence in Inauguration of our Internet
on 29.4.2007 Sunday at 9.50 a.m.



*Inauguration by*

Sri Anam Vivekananda Reddy
M.L.A., Nellore

*Chief Guests:*

Sri Pusala Rangaiah, RTC Zonal Chairman, Nellore.
Smt. N. Bhanusri, D.P.C. Member & Corporator

FEATURES :
INTERNET
E-MAIL
CHATING
WEB CAM
CD & DVD WRITING
SCANNING
PRINTING
XEROX

TYPES OF GAMES :
ACTION
ADVENTURE
SPORTS
RACING
STRATEGY & MORE

GAMING FEATURES :
WE PROVIDE
LATEST AND
EXCITING PC.
GAMES.

Your's
D.Ravindra Babu
Chairman,
Andhra Pradesh Students and Parents Welfare Trust, Chennai
Cell: 93810 08949





టాప్ ర్యాంకులు వచ్చినప్పటికీ ఇంటర్‌మీడియట్ బోర్డు ఆదేశాలమేరకు ర్యాంకులు ప్రకటించలేకపోతున్నాం ! మార్కులు మాత్రమే ప్రకటిస్తున్నాం.

M.P.C.
986/1000



Durga Prasad
H.T. 70846082

M.P.C. గ్రూపు సబ్జెక్టులలో
100% మార్కులు సాధించిన నెల్లూరు నారాయణ విద్యార్థులు

| Subject | No. of Students | Subject | No. of Students |
|---|---|---|---|
| Maths - II A | 690 | Physics | 118 |
| Maths - II B | 310 | Chemistry | 194 |

M.P.C.
982/1000



Harika
H.T. 70844829

ఇంటర్ రిజల్ట్స్‌లో...

# నెల్లూరు నారాయణ ప్రభంజనం !

నెల్లూరు నారాయణలో 90% ఆపైన మార్కులు సాధించిన విద్యార్థులు 834 మంది !

M.P.C.

980/1000 Purnima, H.T. 70852059
979/1000 Bhaskar Reddy, H.T. 70847386
978/1000 Praneetha, H.T. 70847362
978/1000 Narmada Reddy, H.T. 70851692
978/1000 Mounika, H.T. 70848353
977/1000 Karthik, H.T. 70849434
976/1000 Vinod Kumar, H.T. 70847712
976/1000 Jyotsna, H.T. 70852088
974/1000 Sriharsha Reddy, H.T. 70845590
974/1000 Sri Sai, H.T. 70849770
974/1000 Ram Sai, H.T. 70848459
974/1000 Sarath babu, H.T. 70845410
974/1000 Mahi Pavan Yadav, H.T. 70845720

Bi.P.C.

968/1000 V.Umapathi, H.T. 70845755
968/1000 Chaithra, H.T. 70847361
966/1000 Geethanjali, H.T. 70845010
962/1000 S.Harshitha, H.T. 70845881
961/1000 Rama, H.T. 70851949
960/1000 Haritha, H.T. 70848057
960/1000 Swaroopa Rani, H.T. 70846147
958/1000 Sasikanth Reddy, H.T. 70845785
958/1000 Bobby, H.T. 70848344
958/1000 Lakshmi Rajyam, H.T. 70843976

Bi.P.C.
పరిమిత విద్యార్థులలోనే గ్రూపు సబ్జెక్టులలో 100% మార్కులు సాధించిన నెల్లూరు నారాయణ విద్యార్థులు

| Subject | No. of Students |
|---|---|
| Botany | 10 |
| Zoology | 18 |
| Physics | 12 |
| Chemistry | 13 |

For IIT TOP RANKS
500 x 3 x 2
CLOCK HOURS PRPGRAMME
Contact : 9912343808, 814

For AIEEE TOP RANKS
750 x 3 x 2
CLOCK HOURS PRPGRAMME
Contact : 9912343809, 814, 815, 816, 826.

నారాయణ
విద్యాసంస్థలు - నెల్లూరు


Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.